ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 09.09.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత్ ఫిన్‌టెక్ రంగం అద్భుత విజయాలు సాధిస్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కొనియాడారు.

2. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజా జీవితంలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 17 నుంచి నెల రోజుల పాటు సేవా సంకల్ప్ అభియాన్ ను నిర్వహిస్తున్నట్లు బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ తెలిపారు.

3. కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ శ్రీలంక పర్యటనలో భాగంగా కొలంబోలో ఆ దేశ అధ్యక్షుడు అనుర కుమార దిసానాయకతో సమావేశమయ్యారు.

4. అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయ సహా దేశంలోని పలు రాష్ట్రాల్లో ఈ రోజు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

---

**భారత్ ఫిన్‌టెక్**

భారత్ ఫిన్‌టెక్ రంగం అద్భుత విజయాలు సాధిస్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కొనియాడారు. ముంబైలో జరిగిన గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ 2026 ను ప్రారంభించిన ప్రధానమంత్రి దేశ డిజిటల్ విప్లవంలో యూపీఐ కీలక పాత్ర పోషించిందని చెప్పారు. ఆగస్టు నెలలోనే దేశంలో **24 బిలియన్లకు పైగా** యూపీఐ లావాదేవీలు జరగడం ఈ విజయానికి

నిదర్శనమన్నారు. సాంకేతిక సాధికారత ద్వారా ఆర్థిక సమానత్వాన్ని సాధించడంలో యూపీఐ ఒక అద్భుత సాధనంగా మారిందని తెలిపారు. సాంప్రదాయ బ్యాంకింగ్ వ్యవస్థలు సైతం చేరుకోలేని ప్రాంతాలకు యూపీఐ సేవలు విస్తరించాయని మోదీ అన్నారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా **11 దేశాలలో** యూపీఐ సేవలు అందుబాటులోకి వచ్చాయని , సింగపూర్‌తో ఇప్పటికే అమలవుతున్న పద్ధతిలో ఇతర దేశాల చెల్లింపు వ్యవస్థలతో యూపీఐని అనుసంధానించాలని పిలుపునిచ్చారు. ప్రవాస భారతీయ**లు** ఎక్కువగా నివసించే దేశాలతో ఈ అనుసంధానం ద్వారా విదేశీ మారకపు లావాదేవీల ఖర్చులు తగ్గుతాయని , స్వదేశంలో ఉన్న కుటుంబాలకు డబ్బులు సులభంగా, వేగంగా అందుతాయని మోదీ స్పష్టం చేశారు.

బైట్: ప్రధాని మోదీ

NSD

**PM- SANSKRIT QUOTE**

సమాజంతో సామరస్యంగా జీవించే కళను విజ్ఞానం నేర్పుతుందని , అది జ్ఞానాన్ని సంపదను ప్రసాదిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. సోషల్ మీడియా వేదికగా ఒక సంస్కృత శ్లోకాన్ని పంచుకుంటూ , విజ్ఞానం జ్ఞానాన్ని , సంపదను పెంపొందిస్తుందని , వ్యక్తి గౌరవాన్ని ఇనుమడింపజేస్తుందని ఆయన తెలిపారు. ధర్మబద్ధమైన పాలనకు చేసే సేవ ఎంత అమూల్యమైనదో, విజ్ఞానం కూడా అంతే విలువైనదని , జీవితాన్ని ఉన్నత స్థాయికి చేర్చే శక్తి అని మోదీ అభివర్ణించారు.

NSD

**AGA KHAN-VISIT INDIA**

ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ఆహ్వానం మేరకు ఇస్మాయిలీ కమ్యూనిటీ 50వ ఇమామ్‌గా బాధ్యతలు స్వీకరించాక ప్రిన్స్ రహీమ్ ఆగాఖాన్ ఈరోజు నుంచి ఈ నెల 15 వరకు

తొలిసారిగా భారత్‌లో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా రేపు రాధాకృష్ణన్ తో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. అనంతరం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము , ప్రధానమంత్రి నరేంద్ర మోదీని మర్యాదపూర్వకంగా కలుసుకుంటారు. అలాగే కేంద్ర హోంమంత్రి అమిత్ షా, విదేశీ వ్యవహారాల మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్‌లతో సమావేశమవుతారు.ఢిల్లీ పర్యటన ముగిసిన అనంతరం అహ్మదాబాద్, ముంబై, హైదరాబాద్ నగరాలను సందర్శిం స్తారు. ఆగాఖాన్ డెవలప్‌మెంట్ నెట్‌వర్క్ ఆధ్వర్యంలో ఈ నగరాల్లో అమలవుతున్న వివిధ అభివృద్ధి , సామాజిక సంక్షేమ కార్యక్రమాలను పరిశీలిస్తారని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది.

NSD

**REV EARLY BJP - PM 25 YEARS**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజా జీవితంలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ సెప్టెంబర్ 17 నుంచి నెల రోజుల పాటు దేశవ్యాప్తంగా సేవా సంకల్ప్ అభియాన్ ను నిర్వహిస్తున్నట్లు బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ తెలిపారు. 2001 అక్టోబర్ 7న మోదీ తొలిసారిగా గుజరాత్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారని, ప్రజా సేవ నుండి జాతీయ సేవ అనే మంత్రంతో ఈ ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారని నితిన్ పేర్కొన్నారు. మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధిలో దూసుకెళ్లడమే కాకుండా, మన సాంస్కృతిక గుర్తింపు , వారసత్వం మరింత బలోపేతం అయ్యాయని చెప్పారు. ఈ 'సేవా సంకల్ప్ అభియాన్ ' సెప్టెంబర్ 17న రక్తదాన శిబిరంతో ప్రారంభమవుతుందని, అక్టోబర్ 7న గ్రామాలను, పట్టణాలను అనుసంధాని చేస్తూ సేవా జ్యోతి కలశ్ యాత్ర ను నిర్వహిస్తామని నితిన్ నబిన్ తెలిపారు. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 17 వరకు ప్రజల భాగస్వామ్యంతో సేవా మేరా యోగ్‌దాన్ కార్యక్రమం కింద వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు.

**BYTE: NITIN NABIN**

NSD

**RAJNATH - INDIAN COMMUNITY**

భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కొలంబోలో శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసానాయకతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఇరు దేశాల అభివృద్ధి , ప్రజల సంక్షేమం కోసం కలిసి పనిచేయడాన్ని కొనసాగిస్తామని పునరుద్ఘాటించారు. భద్రత , రక్షణ, శాంతి, శ్రేయస్సును నిర్ధారించడానికి సంయుక్తంగా కృషి చేయాలని తాము పునరుద్ఘాటించినట్లు సింగ్ సోషల్ మీడియా పోస్ట్ లో తెలిపారు. కొలంబోలో జరిగిన సమావేశంలో శ్రీలంకలోని ప్రవాస భారతీయులతో రాజ్‌నాథ్ సింగ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ , శ్రీలంకలోని భారతీయులు ఇరు దేశాల మధ్య మైత్రీ బంధాన్ని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ఇరు దేశాల మధ్య ఉన్న చారిత్రక , సాంస్కృతిక ఆధారంగా ఏర్పడిన సంబంధాలు ద్వైపాక్షిక పురోగతికి బలమైన పునాదిగా నిలిచాయన్నారు. ఏ కష్టకాలంలోనైనా భారత్ శ్రీ లంకకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. ఈ భేటీలో భారత్ సాధిస్తున్న ఆర్థిక పురోగతిని వివరిస్తూ.. ప్రపంచ ఆర్థిక సవాళ్లు ఎదురవుతున్నా .. 2026-27 మొదటి త్రైమాసికంలో భారతదేశ ఆర్థిక వ్యవస్థ 7.8 శాతం వృద్ధిని సాధించిందని తెలిపారు. ప్రపంచ వృద్ధికి భారత్ 16 శాతానికి పైగా తోడ్పాటునందిస్తోందని వెల్లడించారు. గత 12 ఏళ్లలో 38 దేశాలతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకున్నామని, అందులో 8 ప్రధాన దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా భారత్-యూరోపియన్ యూనియన్ మధ్య కుదిరిన ఒప్పందాన్ని మదర్ ఆఫ్ ఆల్ డీల్స్ గా అభివర్ణించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో అంతర్జాతీయ వేదికలపై భారత్ గళానికి ప్రపంచం గుర్తింపునిస్తోందని , దీనివల్ల దేశ గ్లోబల్ విశ్వసనీయత గణనీయంగా పెరిగిందని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు.

NSD

**SHAH - BATRA**

కార్గిల్ యుద్ధ వీరుడు , పరం వీర్ చక్ర గ్రహీత కెప్టెన్ విక్రమ్ బత్రా జయంతి సందర్భంగా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా , కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆయనకు ఘన నివాళులు అర్పించారు. దేశాన్ని రక్షించే క్రమంలో కెప్టెన్ విక్రమ్ బత్రా కరిగిల్ మంచు శిఖరాలపై అసాధారణ ధైర్యసాహసాలు, చెక్కుచెదరని దేశభక్తిని ప్రదర్శించి ప్రాణత్యాగం చేశారని ఓం బిర్లా సామాజిక మాధ్యమ వేదికగా కొనియాడారు. ఆయన వీరత్వం , సాహసం భవిష్యత్ తరాలకు ఎప్పటికీ స్ఫూర్తినిస్తూనే ఉంటుందని అమిత్ షా ఆయన పేర్కొన్నారు.

NSD

**SHAH - BHARATENDU**

హిందీ సాహిత్య పితామహుడు భారతేందు హరిశ్చంద్ర జయంతి సందర్భంగా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ రోజు ఆయనకు నివాళులు అర్పించారు. భావాలు , భాష, శైలిలో నూతనత్వాన్ని జోడించి హిందీకి ఆధునిక రూపాన్ని తీసుకువచ్చారని అమిత్ షా సామాజిక మాధ్యమ వేదికగా కొనియాడారు. మాతృభాషను కేవలం భావప్రసార సాధనంగా కాకుండా, జాతీయ ఆత్మగౌరవానికి , చైతన్యానికి మూలస్తంభంగా భారతేందు హరిశ్చంద్ర భావించారన్నారు. భారతేందు సృష్టించిన సాహిత్యం సమాజం పట్ల బాధ్యతను , దేశభక్తిని పెంపొందిస్తూ నేటికీ ప్రజలకు స్ఫూర్తినిస్తూనే ఉందని ఓం బిర్లా పేర్కొన్నారు.

NSD

**MEA- DNA PROFILE**

ఖాట్మండులోని భారత ఫోరెన్సిక్ బృందం కీలకమైన పురోగతిని సాధించిందని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇప్పటివరకు 1,400కి పైగా DNA నమూనాలను ప్రాసెస్ చేయడంతో పాటు 378 DNA ప్రొఫైళ్లను రూపొందించిందని, నేపాల్‌లోని చిలిమే టన్నెల్ వద్ద సహాయక చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొంది . భారత్-నేపాల్ సంయుక్త సాంకేతిక బృందం టన్నెల్‌లో పేరుకుపోయిన బురదను తొలగించే పనులను ముమ్మరం

చేసింది. అయితే , టన్నెల్ వాలు ప్రాంతం ,కఠిన ప్రదేశాలు సహాయక సిబ్బందికి సవాళ్లను విసురుతున్న. సాంకేతిక బృందాలు నూతన పద్ధతులను ఉపయోగిస్తూ ముందుకు వెళ్తున్నాయి.భారీ యంత్రాలను టన్నెల్ లోపలికి తీసుకువెళ్లేందుకు వీలుగా తాత్కాలిక రహదారి నిర్మాణం వేగంగా జరుగుతోంది. ఈ సహాయక చర్యల ద్వారా బాధితుల గుర్తింపు ప్రక్రియ వేగవంతం కానుంది.

NSD

**INDIA- HOUTHI ATTACK**

సౌదీ అరేబియా లో పౌరులు , ఆర్థిక కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని హౌతీలు జరిపిన దాడులను భారత్ ఖండిస్తుందని విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణ్ధీర్ జైస్వాల్ అన్నారు. ప్రాంతీయ భద్రతను , స్థిరత్వాన్ని దెబ్బతీసే ఇటువంటి దాడులు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని పేర్కొన్నారు. అలాగే , బాబ్-ఎల్-మండేబ్ జలసంధిలో సముద్ర నావిగేషన్ స్వేచ్ఛకు ఇవి ముప్పు కలిగిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

NSD

**EVE - IMD WEATHER**

దేశంలోని పలు ప్రాంతాల్లో ఈ రోజు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. అరుణాచల్ ప్రదేశ్ , అస్సోం, మేఘాలయ, మణిపూర్, మిజోరం, త్రిపుర, బిహార్, గంగాటిక్ పశ్చిమ బెంగాల్ , జార్ఖండ్, నాగాలాండ్ , ఒడిశా రాష్ట్రాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. .అలాగే, అండమాన్ నికోబార్ దీవులు, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్ ప్రాంతాల్లో ఉరుములు , మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని IMD తెలిపింది. **హిమాచల్ ప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్ర లో** రానున్న

మూడు నుంచి నాలుగు రోజుల పాటు ఉరుములు , మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది.

NSD

**WORLD PARA ARCHERY**

అహ్మదాబాద్ వేదికగా జరుగుతున్న ప్రపంచ విలు విద్య పారా సిరీస్‌లో భారత క్రీడాకారులు పలు విభాగాలలో స్వర్ణ, కాంస్య పతకాల కోసం పోటీ పడనున్నారు. ఈరోజు జరిగే మ్యాచ్‌లలో భారత్ పలు పతకాలు గెలుచుకునే అవకాశం ఉంది. పారా రికర్వ్ మిక్స్డ టీమ్ స్వర్ణ పతక పోరులో భారత్ నుంచి భావన , హర్విందర్ సింగ్ జోడీ చైనాకు చెందిన లియాంగ్ కియురాంగ్ , జియా లీలతో తలపడ తారు. అలాగే పారా కాంపౌండ్ మహిళల వ్యక్తిగత ఫైనల్‌లో ఆర్చర్ శీతల్ దేవి, కజకిస్తాన్‌కు చెందిన ఐజాడా సెడాన్‌తో స్వర్ణం కోసం పోటీ పడతారు. మరోవైపు శీతల్ దేవి , తోమన్ కుమార్‌తో కలిసి పారా కాంపౌండ్ మిక్స్డ టీమ్ కాంస్య పతక పోరులో ఇరాక్ జంటతో తలపడతారు.

NSD

--------------------------------------------------------------------------------

**SHUKLA DP-I 09.09.2026**
**SHAH - BATRA**

Union Home Minister Amit Shah today paid tribute to Param Vir Chakra awardee Captain Vikram Batra on his birth anniversary. In a social media post, Mr Shah said that in the Kargil War, Captain Vikram Batra not only captured strategically vital peaks, but also elevated the morale of his fellow soldiers to the skies through his unparalleled leadership and valor. He added that Mr Batra who down his life for the nation at the young age of 24, will continue to inspire everyone to place the welfare of the nation above everything else. **SHIVANG/0900**

**SHUKLA DP-I 09.09.2026**
**SHAH - BHARATENDU**

Union Home Minister Amit Shah today paid tribute to the pioneer of modern Hindi literature Bharatendu Harishchandra on his birth anniversary. In a social media

post, Mr Shah said that Bharatendu Harishchandra infused novelty into emotion, language, and style, thereby giving Hindi its modern form. The Minister added that in his works, one clearly sees the consciousness of social reform alongside devotion to God, advocacy for women's education and inspiration for independence. Mr Shah said that Bharatendu Harishchandra regarded the mother tongue not merely as a medium of communication, but as the foundation of national self-respect and awareness.

**SHIVANG/0934 HRS**

**SHUKLA DP-I 09.09.2026**

**MEA- DNA PROFILE**

External Affairs Ministry today stated that the Indian forensic team in Kathmandu has made significant progress in its work, processing more than one thousand four hundred DNA samples so far. It said that the team has generated three hundred and seventy eight DNA profiles till now. Meanwhile, the joint technical team from India sustained its dewatering and slush removal activities at the tunnel in Chilime today. However, the slope of the tunnel and constrained access, continue to pose challenges despite the use of innovative methods by the team. MEA said that construction of the makeshift path for inducting heavy machinery for clearing the tunnel is also moving forward and expected to be complete in another 2-3 days.

**SHIVANG/0956 HRS**

**SHAILESH DP-I 09.09.2026**

**AGA KHAN-VISIT INDIA**

Prince Rahim Aga Khan V will be on a visit to India from today till the 15th of this month at the invitation of the Vice President CP Radhakrishnan. He will hold talks with the Vice President tomorrow. During his stay in New Delhi, the Aga Khan will also call on the President Droupadi Murmu and Prime Minister Narendra Modi. He will also meet Home Minister Amit Shah and External Affairs Minister Dr S Jaishankar.

External Affairs Ministry said that as part of the visit, the visiting dignitary is also scheduled to travel to Ahmedabad, Mumbai and Hyderabad where Aga Khan Development Network is involved in various development and community initiatives. This is the first visit of Prince Rahim Aga Khan V to India since his accession as the 50th Imam of the Ismaili community.

**SHIVANG/0954 HRS**

**SHAILESH DP-I 09.09.2026**

**BIRLA - BHARATENDU**

Lok Sabha Speaker Om Birla has paid tributes to Bharatendu Harishchandra on his birth anniversary today. In a social media post, Mr Birla said that Bharatendu Harishchandra gave a new direction to Hindi language and literature by linking it with modern consciousness, national pride, and social concerns. He added that the literature created by Bharatendu Harishchandra continues to inspire people even today with responsibility towards society, and dedication to the nation.

**<><>SAMARTH/1022 HRS**

**SHUKLA MP-I 09.09.2026**

**IMD-WEATHER**

India Meteorological Department (IMD) has forecast heavy rainfall over Bihar,

Jharkhand, Gangetic West Bengal, Odisha, Arunachal Pradesh, Assam, Meghalaya, Nagaland, Manipur, Mizoram and Tripura today. The Met Department has predicted thunderstorm accompanied with lightning and gusty winds over Andaman and Nicobar Islands, Andhra Pradesh, Tamil Nadu ,Puducherry and Karaikal. According to IMD, Coastal Andhra Pradesh and Kerala and Mahe may are expected to experience hot and humid weather today.

**SHIVANG/0710**

**SHAILESH DP-I 08.09.2026**
**INDIA- HOUTHI ATTACK**

India has condemned the reported Houthi attacks on Saudi soverign territory, especially the targeting of civilian and economic facilities. In a response to a media query on the attacks in Saudi Arabia, External Affairs Ministry Spokesperson Randhir Jaiswal said that such attacks that undermine regional security and stability and threatened freedom of navigation in the Bab-el-Mandeb were unacceptable.

**SHIVANG/SUPARNA/1132 HRS**

**SHUKLA MP-II 09.09.2026**
**RAJNATH - INDIAN COMMUNITY**

Defence Minister Rajnath Singh has described Indian community in Sri Lanka as a bridge between the two countries, saying they play a crucial role in strengthening friendship between the two nations. Mr Singh, who reached Colombo yesterday on a three-day visit to Sri Lanka, made the remarks while interacting with members of the Indian diaspora. The Defence Minister said that India will always stand firmly with Sri Lanka in times of crisis, underlining that the relationship between the two countries is based on shared history, culture and faith. He said both nations share close cultural and civilisational ties, which have provided a strong foundation for the growth of the bilateral relationship. In his address, Mr Singh highlighted India’s rapid economic transformation, saying the country is among the fastest-growing major economies in the world and contributes more than 16 per cent to global growth. Noting that India's economy grew at 7.8 per cent in the first quarter of 2026-27 amid global economic challenges, Mr. Singh pointed out that India has concluded trade deals with 38 countries over the last 12 years, including Free Trade Agreements (FTA) with eight major nations. Referring to the India-European Union FTA as the ‘Mother of All Deals’, he said the agreement opens access to the massive EU market and reflects India’s growing diplomatic and economic capabilities. Mr. Singh credited Prime Minister Narendra Modi for the significant rise in India’s global credibility, saying that compared to 12 years ago, the world today listens when India speaks on the international stage.

Mr Singh, who is leading a high-level delegation comprising senior officials from the ministries of defence and external affairs, was received at the Bandaranaike International Airport by Sri Lanka's Deputy Minister of Defence Maj Gen (Retd) Aruna Jayasekara.

**RUPESH/PTI/0654**

**SHAILESH DP-I 08.09.2026**
**PM- SANSKRIT QUOTE**

Prime Minister Narendra Modi today said that that wisdom teaches the art of living in harmony with society and grants knowledge and prosperity. Sharing a Sanskrit quote in a social media post, Mr Modi said that knowledge imparts wisdom and prosperity, fills the heart with joy and enhances one's dignity. He added that wisdom is as precious as service to righteous governance, beloved by the heart and a force that uplifts life.

**SHIVANG/1119 HRS**

**SHAILESH DP-I 09.09.2026**

**REV EARLY BJP - PM 25 YEARS**

The BJP will launch a month long Seva Sankalp Abhiyan from 17th of this month to mark Prime Minister Narendra Modi's 25 years in public life. Addressing a press conference in New Delhi today, BJP President Nitin Nabin said that the Prime Minister will complete 25 years of his public service on 7th of October **as on this day in 2001 Mr Modi began his tenure as the Chief Minister of Gujarat**. He added that over these years, Mr Modi has steadfastly continued this journey of service guided by the mantra of from public service to national service. The BJP President emphasized that under the leadership of Prime Minister Modi, India's progress has not been limited to development, but India's cultural identity and heritage have also been strengthened. The Seva Sankalp Abhiyan will begin with organising Blood Donation Camp. Mr Nabin informed that Seva Jyoti Kalash Yatra will also be taken out on the 7th of October, connecting villages and urban areas to express gratitude to the Prime Minister. He said that Seva Mera Yogdan programme will be held from 17th of this month to 17th of October with public participation under which various activities will be taken out.

**BYTE NITIN NABIN**

**<><>SAMARTH/SHIVANG/ANAND/1147 HRS**

**SHAILESH DP-I 09.09.2026**

**RAJNATH - SRI LANKA**

Defence Minister Rajnath Singh held a meeting with President of Sri Lanka Anura Kumara Dissanayake in Colombo today. During the meeting both the leaders reaffirmed that as civilisational twins, close neighbours and maritime partners India and Sri Lanka will continue to work together for the development of both the countries and welfare of their people. In a social media post, Mr Singh said that they also reaffirmed to work jointly to ensure the safety, security, peace and prosperity of the region.

**<><>SAMARTH/ANKIT/1210 HRS**